## ప్రియాంక గాంధీ గెలుపు పట్ల హర్షం



3

కెరటం (సామాన్యుడి ఆయుధం) న్యూస్
ఆదివారం 24 నవంబర్ 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# జార్ఖండ్‌లో ఫలించి ఉప ముఖ్యమంత్రి భట్టి వ్యూహం



- జార్ఖండ్‌లో ఇండియా కూటమి ఘన విజయం
- ఏఐసీసీ ఇంఛార్జిగా సక్సెస్ కొట్టిన ఉప ముఖ్యమంత్రి
- మేనిఫెస్టో, ప్రచార వ్యూహం.. అన్నింటా భట్టి మార్క్
- కూటమిని విజయతీరాలకు చేర్చేలా పక్కా ప్లానింగ్
- కేడర్ - లీడర్ల మధ్య సమన్వయం చేస్తూ.. గెలుపుకు కృషి
- వయనాడ్ ప్రియాంక గాంధీ చారిత్రక విజయం
- రాహుల్, ప్రియాంక గాంధీల నాయకత్వం పై మరింత విశ్వాసం
- ప్రియాంక గాంధీ గెలుపు పట్ల మహమ్మద్ జావేద్ హర్షం

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

జార్ఖండ్ శాసనసభ ఎన్నికలకు ప్రకటన వెలువడ్డమే తరువాయి అఖిల భార్ కాంగ్రెస్ కమిటీ.. పార్టీకి విధేయుడుగా ముద్ర పడ్డ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కు బాధ్యతలు అప్పిగించింది. ఏఐసీసీ ఇంఛార్జిగా, స్టార్ క్యాంపెనర్‌గా భట్టి విక్రమార్క జార్ఖండ్‌లో కూటమి గెలుపుకు తిరుగులేని వ్యూహాలు రచించారు. కూటమి పార్టీలతో సీట్ల సర్దు బాటునుంచి మిగతా 2లో..



## శ్రీ సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకున్న మంత్రి పొంగులేటి





2

## ప్రాంగణ నియామకాలలో యస్.బి.ఐ.టి. విద్యార్థుల ఎంపిక

3

## ఈనెల 26న జరిగే కలెక్టర్ కార్యాలయాల ముట్టడిని జయప్రదం చేయండి

- సంయుక్త ప్రశాంత్ మోర్చా, జాయింట్ ప్లాట్ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్
- ఖసంయుక్త పిలుపు

4

## కెసిఆర్ విధానాలనే అమలు చేస్తున్న రేవంత్‌రెడ్డి

- గ్యారెంటీ లేని ఆరు గ్యారంటీలు
- కార్మికుల కర్షకులకు వ్యతిరేకంగా చట్టాలు తెస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వ విధానాలను తిప్పి కొట్టాలి
- సిపిఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్

5



# జార్ఖండ్‌లో ఫలించి ఉప ముఖ్యమంత్రి భట్టి వ్యూహం



(మొదటిపేజీ తరువాయి..)

మేనిఫెస్టో రూపకల్పన వరకూ అన్నింటా తానై వ్యవహరించారు. కూటమి పార్టీల మధ్య సయోధ్యను కుదర్చడంలోనూ, ఉమ్మడి ప్రచారంలోనూ ఉప ముఖ్యమంత్రి తనదైన శైలిలో ముందుకు దూసుకుపోయారని ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ జావేద్ కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు గుర్రాలను ఎంపిక చేయడం లోనూ, వారి విజయం కోసం కూడా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విస్తృతంగా కృషి చేశారు. ఏడు గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని స్థానిక నాయకత్వం, కేడర్, సోషల్ మీడియాకు సూచించారు. ప్రతి గడపకు గ్యారంటీలను చేర్చేలా కేడర్‌ను ముందుకు ఉరికించారని జావేద్ తెలిపారు.ఆదివాసులు రాష్ట్రంగా పేరొందిన జార్ఖండ్ సంపదను అదానీ, అంబానీ వంటి క్రోని కేపిటలిస్టులకు దోచి పెట్టేలా బీజేపీ వ్యవహరిస్తోందనే వాదనను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రజలకు అర్థమయ్యేలా చెప్పి.. వారిని మెప్పించారు. ప్రజలందరికీ సమాన హక్కులు కావాలంటే రాజ్యాంగ పరిరక్షణ చేయాలని.. అందుకు కాంగ్రెస్ కూటమికి ఓట్లేయాలని భట్టి విక్రమార్క చెప్పిన వాదనను అక్కడి ప్రజలు ఏకకంఠంతో అంగీకరించారని ఎన్నికల ఫలితాలు స్పష్టం చేస్తున్నాయని జావేద్ అన్నారు.

**ప్రియాంక గాంధీ గెలుపు.. దేశ రాజకీయలకు మలుపు**

కేరళ వయనాడ్ పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ తో విజయం సాధించిన ప్రియాంక గాంధీది చారిత్రక విజయం అమహ్మద్ జావేద్ హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయం పట్ల ప్రజాస్వామ్య వాదులు, రాజ్యాంగ, లౌకికశక్తుఁ హర్షం వ్యక్తం చేస్తున్నాయి. ప్రజాస్వామ్యం బతికి ఉండాలంటే ఒక్క గాంధీ – నెహ్రూ వారసత్వంతోనే సాధ్యం అవుతుంది అని భావించిన ఎంతో విద్యా వంతులు కల్గిన కేరళ ప్రజలు ప్రియాంక గాంధీ ని గెలిపించారని అన్నారు. ప్రియాంక గాంధీ మొట్ట మొదటి సారిగా ప్రత్యక్షంగా ఎన్నికల్లో పోటీ చేసి అత్యధిక మెజారిటీతో గెలవడం పట్ల వయనాడ్ ప్రజలకు గాంధీ కుటుంబం పట్ల ఉన్న అభిమానానికి నిలువెత్తు నిదర్శనం అని ధీమా వ్యక్తం చేశారు. ఝార్ఖండ్‌లోనూ ఇండియా కూటమి విజయంలో ముఖ్య పాత్ర వహించిన వారిలో మన డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఉండటం ఎంతో ఆనందనీయమని అన్నారు. జార్ఖండ్ రాజకీయాల్లో 24 ఏళ్లుగా కొనసాగుతున్న సంప్రదాయానికి భట్టి వేసే వ్యూహాలు ముగింపు పలికినట్లు కనిపిస్తున్నాయని అన్నారు. ప్రతి ఐదేళ్లకోసారి ప్రభుత్వాన్ని మార్చే జార?ండ్ ప్రజల తీర్పు, ఈసారి భట్టి అమలు చేసిన వ్యూహాల వల్ల మార్పు చెందారనేది స్పష్టం అవుతోంది అని అన్నారు.

## శ్రీ సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకున్న మంత్రి పొంగులేటి





**భద్రాచలం, కెరటం న్యూస్ ప్రతినిధి**

భద్రాచలంలో శ్రీ సీతారామచంద్రస్వామి వారిని తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో ఆలయంలోకి ఆహ్వానించి మంత్రికి పరిపట్టం పెట్టి స్వామి వారి యొక్క క్షేత్ర విశిష్టతను మంత్రికి వివరించారు. అనంతరం మంత్రి పొంగులేటి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. రామాలయంలో ఉన్నటువంటి శ్రీ లక్ష్మీ తాయారు అమ్మ వారి కోవెలలో మంత్రి పొంగులేటికి ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనాలు ఇచ్చి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఐఏఎస్, ఎస్పీ రోహిత్ రాజ్ ఐపీఎస్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు , అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మీడియాతో మాట్లాడుతూ.... భద్రాచలం రామాలయ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని దీనిలో భాగంగా ఇప్పటికే 70 కోట్ల రూపాయలను రామాలయం మాడవీదుల అభివృద్ధి కొరకు విడుదల చేయడం జరిగిందని ఈ మాడవీధుల అభివృద్ధికి సుమారు రెండు ఎకరాలకు పైగా భూమి కావాలని ఇప్పటికే అధికారులు దానికి సంబంధించినటువంటి ల్యాండ్ కూడా ప్రజల వద్ద నుండి ప్రజలకు వ్యాల్యూ చేసి భూమిని గుర్తించడం జరిగిందని త్వరలోనే రామాలయం అభివృద్ధి జరగడం ఖాయమని ఆయన అన్నారు. అనంతరం ఆలయ అధికారులతో కలిసి రామాలయ మాడవీధుల అభివృద్ధి పనుల వివరాలు గురించి అడిగి తెలుసుకున్నారు.అంతేకాకుండా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులం ఉన్నామని ముగ్గురం కలిసి భద్రాచలం రామాలయం అభివృద్ధిలో ముందుంటామని ఆయన అన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క , మంత్రి తుమ్మల కూడా రామాలయం అభివృద్ధికి వెనకడుగు వేయరని పేర్కొన్నారు. భద్రాచలం రామాలయం మీద ప్రేమ ఉంది కనుక భద్రాచలంలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించడం జరిగిందని మరొకసారి ఆయన గుర్తు చేశారు.

## వనభోజన మహోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు పువ్వాళ్ళ, రాయల





**వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి**

కార్తీక మాస వనభోజన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు. ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గం ఏన్కూర్ మండలం లో నిర్వహించిన కమ్మ వారి కార్తీక మాస వనభోజన మహోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తో కలిసి పాల్గొన్నారు.. ఈ సందర్భంగా కమ్మ సంఘం నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైరా టీపిసిసి సభ్యులు వడ్డే నారాయణరావు, మద్దినేని రమేష్ తదితరులు పాల్గొన్నారు..

## మేదరమెట్ల పుల్లయ్య చౌదరిని పరామర్శించిన బీఆర్ఎస్ నేతలు



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఇటీవల మొకాళ్ళ కు ఆపరేషన్ చేయించుకున్న మేదరమెట్ల పుల్లయ్య చౌదరిని పరామర్శించిన ఎమ్మెల్సీ &ఉఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, సత్తుపల్లి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు, ఖమ్మం రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణు గోపాల్, నేలకొండపల్లి మండల పార్టీ అధ్యక్షులు ఉన్నం బ్రహ్మయ్య, మరియు నాయకులు ముత్యాల వెంకటప్పరావు, దయాకర్, జమీల్, గొట్టెముక్కల శ్రీను, మహర్షి తదితరులు పాల్గొన్నారు.

## ప్రియాంక గాంధీ విజయం పట్ల మంత్రి తుమ్మల హర్షం



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

కేరళలో వయనాడ్‌లోక్ సభ ఉప ఎన్నికల్లో ప్రియాంక గాంధీ ఘనవిజయం సాధించడం పట్ల రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. వయనాడ్ ప్రజల తీర్పు అమోఘం అన్నారు. మొదటి సారి ప్రత్యక్ష రాజకీయాల్లో ఆరెగంట్రం చేసిన ప్రియాంక గాంధీ అత్యధిక మెజరిటీతో ఘన విజయం సాధించడం పట్ల అక్కడి ప్రజలు గాంధీ కుటుంబం పట్ల, నెహ్రూ వారసత్వం పట్ల ఎంత విధేయత చూపుతున్నారో మరో మారు నిరూపితం అయిందన్నారు. వయనాడ్లో రాహుల్ గాంధీ రికార్డును ప్రియాంక గాంధీ బ్రేక్ చేసి ప్రజల అభిమానాన్ని చూరగోన్నారు. విద్యా వంతులైన కేరళ ప్రజలు కాంగ్రెస్ కు అండగా ఉండటం వారిపట్ల గౌరవాన్ని, నమ్మకాన్ని సూచిస్తుందన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కు గాంధీ కుటుంబంతోనే సాధ్యం అని కేరళ ప్రజలు విశ్వసిస్తున్నారని తెలిపారు. ప్రియాంకా గాంధీ కి అత్యధిక మెజారిటీ ఇచ్చి గెలిపించిన వయనాడ్ ప్రజలకు తెలంగాణ ప్రజల తరఫున మంత్రి తుమ్మల ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## హ్యాండ్ రైటింగ్, డ్రాయింగ్ పోటీలలో స్మార్ట్ కిడ్జ్ విద్యార్థుల ప్రతిభ

### స్మార్ట్ కిడ్జ్ విద్యార్థులకు రంగోత్సవ్ మెరిట్ మెడల్స్



**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్**

ముంబాయికి చెందిన ఆర్గనైజేషన్ ఆఫ్ నేషనల్ ఆర్ట్ కాంపిటీషన్ 2024 సంస్థ వారు నిర్వహించిన రంగోత్సవ్ సెలబ్రేషన్స్లో హ్యాండ్ రైటింగ్, డ్రాయింగ్ పోటీలలో స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాల విద్యార్థులకు రంగోత్సవ్ మెరిట్ మెడల్స్ లభించాయి. నేషనల్ లెవెల్ ఆర్ట్ కాంపిటీషన్ పోటీలలో పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ చూపి మెడల్స్ గెలుచుకున్నారు. పాఠశాలకు చెందిన మచ్చ నిరూప తన అద్భుత ప్రతిభతో బొమ్మలు గీసి మెరిట్ ట్రోఫీ మెడల్ ను సొంతం చేసుకుంది. అలాగే పాఠశాలకు చెందిన బట్టు యశ్విని సాయి హ్యాండ్ రైటింగ్ పోటీలలో బిం మెడల్ లభించింది. పాఠశాలకు చెందిన 20 మంది విద్యార్థులకు ప్రతిభా అవార్డులు లభించాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మెరిట్ మెడల్స్ సాధించిన విద్యార్థులను అభినందించారు. తమ పాఠశాలలో విద్యార్థులను చదువుతోపాటు క్రీడా, సాంస్కృతిక, పలు రకాల నైపుణ్యాలను వెలికి తీసి నిత్యం ప్రోత్సహిస్తున్నామని కృష్ణ చైతన్య తెలియజేశారు. మెరిట్ అవార్డు పొందిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

# ప్రియాంక గాంధీ గెలుపు పట్ల హర్షం

- జార్ఖండ్‌లో ఫలించిన భట్టి వ్యూహం
- జిల్లా కాంగ్రెస్ నాయకుల్లో జోరు
- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అధ్యక్షతన సంబురాలు

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

కేరళలో వయనాడ్ పార్లమెంట్ ఉప్ప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ప్రియాంక గాంధీ ఘనవిజయం సాధించడం పట్ల జిల్లా కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. అందులో భాగంగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో శనివారం కాంగ్రెస్ నాయకులు సంబురాలు నిర్వహించారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు మాజీ శాసనమండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. మొదటి సారి ప్రత్యక్ష రాజకీయాల్లో ఆరంగేట్రం చేసిన ప్రియాంక గాంధీ 3 లక్షల 94 వేల ఓట్ల మెజరిటీతో విజయం సాధించడం పట్ల అక్కడి ప్రజలు



గాంధీ కుటుంబం పట్ల, నెహ్రూ వారసత్వం పట్ల ఎంత విధేయత చూపుతున్నారో మరో మారు నిరూపితం అయిందని ఆశాభావం వ్యక్తం చేశారు. అదే విధంగా జార?ండ్ లో డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క రాజకీయ వ్యూహ రచన సైతం ఫలించిందని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి న్యాయ బద్ధంగా గెలవలేదని ఆరోపించారు. దీనికి నిదర్శనమే ఎంతో విద్యా వంతులైన కేరళ ప్రజలు కాంగ్రెస్‌కు అండగా ఉండటంతో తెలుస్తుందని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణకు గాంధీ కుటుంబంతోనే సాధ్యం అని కేరళ ప్రజలు విశ్వసిస్తున్నారని తెలిపారు. ప్రియాంకా గాంధీకి అత్యధిక మెజారిటీ ఇచ్చి గెలిపించిన వయనాడ్ ప్రజల కు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో వీరితో



పాటు టీపీసీసీ సభ్యులు, జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు, పీఏసీఎస్ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం, జిల్లా మహిళా కాంగ్రెస్, సేవాదళ్, కిసాన్, మైనారిటీ అధ్యక్షులు దొబ్బ సౌజన్య, సయ్యద్ గౌస్, మొక్కా శేఖర్ గౌడ్, సయ్యద్ ముజాహి ద్ హుస్సేన్, కార్పొరేటర్ మలీదు వేంకటేశ్వ రరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్, వాసిం భాయ్ , ధామా స్వరూప గారు, నగర ఓబీసీ సెల్, మైనారిటీ సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, షేక్ ఖైజర్ అబ్బాస్ భేగ్, సంపటం నరసింహరావు, రజి భాయ్, సయ్యద్ మహమూద్, కిలారి అనిల్ కుమార్, దొడ్డా ప్రవీణ్, ఏలూరి రవికుమార్, పాషా, శ్రీశైలం, మున్నా, ముజాహిద్దీన్, బెజ్జం గంగాధర్, బడేమియా గారు, జాని, అభిరామ్, ధనలక్ష్మి, భవాని, నీలవేణి, సమీర, మంగ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ప్రాంగణ నియామకాలలో యస్.బి.ఐ.టి. విద్యార్థుల ఎంపిక

**ఖమ్మం బ్యాంకు, కెరటం న్యూస్**

హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ సంస్థ 10,000 కోడర్క్ తమ కళాశాల నుండి 16 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ జి. కృష్ణ తెలిపారు. శనివారం కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ప్లేస్మెంట్స్ కు ముఖ్య అతిథిగా హాజరైన కృష్ణ, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఉద్యోగం సాధించాలంటే ముందుగా పట్టుదల కలిగి ఉండాలని పట్టుదల లేనిదే గమ్యం చేరలేమని వారు తెలిపారు. సాధించిన ఉద్యోగాన్ని నిలబెట్టుకొనేలా కృషి చేయాలని వారు విద్యార్థులకు సూచించారు. ప్రముఖ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ సంస్థ 10,000 కోడర్స్ ఎంపికైన విద్యార్థులకు వారి వారి అర్హతను కమ్యూనికేషన్ స్కిల్స్ను బట్టి సంస్థను ఎంపిక చేస్తారని, 10,000 కోడరు 50 కు పైగా సంస్థలతో



అవగాహనా ఒప్పందం కలిగి ఉందని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా.జి. ధాత్రి తెలిపారు. ఎంపిక కాబడిన విద్యార్థులకు వారి వారి సంస్థను అనుసరించి 3 నుంచి 5 లక్షల వార్షిక ఆదాయం అందుతుందని వారు తెలిపారు. వీరితో పాటు మరి కొంత మంది విద్యార్థులను ఎంపిక చేసినట్లు, వారికి కొంత కాలం ఉచితంగా శిక్షణను అందించి ఉద్యోగ నియామకాలు చేపడతారని వారు తెలిపారు. కోడింగ్, గ్రూప్ డిస్కషన్ మరియు ఆప్టిట్యూడ్ పరీక్షలు నిర్వహించి విద్యార్థులను ఎంపిక చేసినట్లు, విద్యార్థులలోని లోటు పాట్లను తెలుపుతూ అసెస్మెంట్ రిపోర్ట్ అందించినట్లు తద్వారా విద్యార్థులు తమ అర్హతలను తెలుసుకోగలరని కళాశాల ప్రిన్సిపల్ డా.జి. రాజ్ కుమార్ తెలిపారు. ఎంపిక కాబడిన విద్యార్థులను వారు అభినందించి శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 10,000 కోడర్స్ కోఫౌండర్ రాకేష్, జనరల్ మేనేజర్ బి. సురేష్, హెచ్.ఆర్. అండ్ కమ్యూనికేషన్ ట్రైనర్ సాయి సాహితీ మరియు కళాశాల అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా? ఎ.వి.వి. శివ ప్రసాద్, గుండాల ప్రవీణ్ కుమార్, డా. జె. రవీంద్రబాబు, డా.యన్. శ్రీనివాసరావు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు ఆశీస్సులు

**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర జర్నలిస్ట్ ఉపేందర్ పుట్టినరోజు సందర్భంగా తన శుభాకాంక్షలు తెలిపారు, ఆశీస్సులు అందజేశారు.తన జన్మదినం సందర్భంగా జాటోత్ ఉపేందర్ సిగ్నేచర్ యూట్యూబ్ ఛానెల్ మేనేజింగ్ డైరెక్టర్ మహేందర్, జర్నలిస్టులు అంజలి,వినయ్ లతో పాటు తన అభిమాన నాయకులు ఎంపీ రవిచంద్రను కలిశారు.ఈ సందర్భంగా ఉపేందర్ కు ఎంపీ రవిచంద్ర మిఠాయి తినిపించి తన ఆశీస్సులు అందజేశారు, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.



## తనగాంపాడు గ్రామంలో పొలంబాట



**ఖమ్మం కెరటం న్యూస్ :**
శనివారం ఖమ్మం రూరల్ మండలం తనగాంపాడు గ్రామంలో జరిగిన పొలంబాట కార్యక్రమంలో ఏ ఈ రామారావు రైతులకు మోటారులకు కేపాసిట్టారు పెట్టుకొని విధ్యుతు ఆదాచేసుకోవాలని, మరియు గ్రామంలో ఎత్తు తక్కువగా విధ్యుత్ తీగలు, ఒరిగిన స్తంబాలు ఉంటే వాటిని మంచిగా చేస్తాము, మరియు ఓవర్ లోడ్ ఉన్న ట్రాన్సఫార్మర్ కిందా కొత్త ట్రాన్సఫ ర్మర్ ఏర్పాటుచేస్తాం అని చెప్పినారు ఈ కార్యక్రమం లో ఎస్.రామారావు, ఏ ఈ, సణ్ముఖచారి ఎస్ ఐ, ఎస్. సీతయ్య ఐ, పి భాస్కర్ ఎల్ ఎం, కందుల కృష్ణార్జున రావు ఏఎల్ఎం, బాలకృష్ణ, దేవరాశెట్టి. ఉపేందర్, కేతినేని. వేణు ,చంద్రయ్య,భూక్యా. నాగేశ్వేరావు, పాములు. సంగయ్య, గుమలా. రామారావు,బానోతు. రాందాసు,గుగ్గిలా. నాగయ్య తదితరులు పాల్గున్నారు

# జార్ఖండ్ ఫలితాలపై కాంగ్రెస్ సంబరాలు

**ఖమ్మం (మధిర), కెరటం న్యూస్**
మధిర కాంగ్రెస్ పార్టీ నాయకు మల్లు భట్టి విక్రమార్క సారథ్యంలో జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయదుందుభి మోగించింది. అలాగే వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నికల్లో 4,08,036 ఓట్ల మెజార్టీతో ప్రియాంక గాంధీ ఘన విజయం సాధించట తో కాంగ్రెస్ శ్రేణులు ఆనందోత్సాహాల్లో మునిగిపోయారు.. మధిర పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదురుగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరం శెట్టి కిషోర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు టపాసులు కాల్చి, స్వీట్లు పంచిపెటీ తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు.ఈ సందర్భంగామాట్లాడుతూ... యప్మల్లు భట్టి విక్రమార్క రాజకీయ చతురత జార్ఖండ్ ఎన్నికల పరిశీలకుడిగా తీసుకున్న నిర్ణయాల వల్ల ఈరోజు జార?ండ్లో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేసింది, ఏఐసీసీ భట్టి విక్రమార్క గారి మీద పెట్టుకున్న నమ్మ కాన్ని నిజం చేసారు అని అన్నారు అలాగే





మొదటి సారి ప్రత్యక్ష రాజకీయాల్లో ఆరెగం ట్రం చేసిన ప్రియాంక గాంధీ అత్యధిక మెజరిటీతో విజయం సాధించడం పట్ల అక్కడి ప్రజలు గాంధీ కుటుంబం పట్ల, నెహ్రూ వారసత్వం పట్ల ఎంత విధేయత చూపుతున్నా రో మరో మారు నిరూపితం అయిందని అన్నారు.ఈ కార్యక్రమంలో మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిర్యాల వెంకటరమ ణ గుప్తా మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు దారా బాలరాజు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్‌లి కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి బీసీ సెల్ అధ్యక్షుడైన ఏ చిలువేరు బుచ్చి రామయ్య ఎస్టీ సెల్ అధ్యక్షు డు బాణావత్ వెంకటరమణ నాయక్ మున్సిపా లిటీ కౌన్సిలర్ మునుగోటి వెంకటేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, బొమ్మ కంటి హరిబాబు, నిడమనూరు వంశీకృష్ణ, పతేపరపు సంగయ్య పట్టణ ఐఎన్టీయూసీ అధ్యక్షుడు షేక్ బాజీ పట్టణ డివిజన్ కమిటీ అధ్యక్షుడు తలుపుల వెంకటేశ్వర్లు, బొల్లెద్దు రాజేంద్ర,మోదుగు బాబు, బండారు నరసింహారావు, మైలవరపు చక్రి, ఆదిమూలం శ్రీనివాసరావు కాంగ్రెస్ నాయకులు అల్లాడి గోపాలరావు, యన్నం కోటేశ్వరరావు, పల్లపోతు ప్రసాద్, తన్నీరు రామకృష్ణ,ఎర్ర గుంట రమేష్,పగిడిపల్లి డేవిడ్, నూర్ మొహమ్మద్, గౌసుద్దీన్, బాలాజీ, మొహమ్మద్ రహీం,ఉట్ల రాంబాబు, దూదేకుల జానీ మొదలగు వారు పాల్గొన్నారు.

## గౌరవరం ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినులకు క్విజ్ పోటీలు



**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం నవంబర్ 23:**
బీర్సా ముండా జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని మండల పరిధి గౌరవరం ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో శనివారం విద్యార్థినిలకు క్విజ్ పోటీలను నిర్వహించారు. పాఠశాలకు చెందిన మొత్తం విద్యార్థులను నాలుగు గ్రూపులుగా విభజించి మదర్ తెరిసా, ఝాన్సీరాణి, రాణి రుద్రమదేవి, సరోజిని నాయుడు గ్రూపులుగా నాలుగు గ్రూపులకు నామకరణం చేసి క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ క్విజ్ పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థినిలు ఉపాధ్యాయులు అడిగే ప్రశ్నలకు నాలుగు గ్రూపులలో విద్యార్థినిలు పోటీపడి మరి జవాబులను సునాయాసంగా తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మడకం. మోతిరు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడం కోసం ఇలాంటి క్విజ్ పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయనిఅన్నారు. గ్రూపులుగా విభజించి ఇలాంటి స్నేహపూర్వక పోటీలు నిర్వహించడం వలన అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలని ఉత్సాహం రెట్టింపు అవుతుందని అన్నారు.విద్యార్థినిలు వార్తలు వినడం ద్వారా పత్రికలు చదవడం ద్వారా అక్టోబర్ దేశంలో ప్రపంచంలో జరిగే విషయాలను తెలుసుకోవాలని విద్యార్థుల జీవితానికి చదివి దిశా నిర్దేశం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మడక మోతిరుతో తో పాటు వార్డెన్ లక్ష్మీపతి రావు పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

# ఈనెల 26న జరిగే కలెక్టర్ కార్యాలయాల ముట్టడిని జయప్రదం చేయండి

- **సంయుక్త ప్రశాంత్ మోర్చా, జాయింట్ ప్లాట్ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్**
- **ఖసంయుక్త పిలుపు**

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**
ఈనెల 26న జరిగే కలెక్టర్ కార్యాలయాల ముట్టడిని జయప్రదం చేయలని సంయుక్త ప్రశాంత్ మోర్చా, జాయింట్ ప్లాట్ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ నాయకులు సంయుక్తంగా పిలునిచ్చారు. సంజీవరెడ్డి భవన్ లో జరిగిన అఖిలపక్ష కార్మిక రైతు వ్యవసాయ కార్మిక సంఘాల నాయకుల సంయుక్త సమావేశంలో అఖిల పక్ష నాయకులు మాట్లాడుతూ 2022 సంవత్సరంలో మహత్తర రైతు పోరాటానికి తలగ్గిన మోడీ న్యాయమైన డిమాండ్స్ ని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని వారు గుర్తు చేశారు. మూడు వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేస్తానని ఎన్నికల కు ముందు హామీ ఇచ్చి మాట తప్పారన్నారు. పండించిన పంటలకు కనీసం మద్దతు ధర ఇస్తామని నమ్మబలికి రైతులను మోడీ మోసం చేశారన్నారు. గతంతో పోలిస్తే పంటలకు పెట్టుబడి 12 నుండి 15% పెరిగిందన్నారు. కానీ మద్దతు ధర మాత్రం పెరగటం లేదని వారు మాపోయారు. 8 గంటల పని విధానం కై పోరాడి కార్మికులు తెచ్చుకున్న పనిగంటలను 10 గంటలకు మార్చారని ,





వారికి ఇవ్వవలసిన కనీస వేతనాన్ని కూడా అమలు చేయడం లేదన్నారు. 44 లేబర్ చట్టాలను రద్దుచేసి పెట్టుకుని దారులకు అనుకూలమైన నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చారన్నారు. నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలన్నారు. కనీస వేతనం 26000 మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని రక్షణ రైల్వే ఆరోగ్యం విద్య వైద్యం తదితర ప్రైవేటీకరణను ఆపాలన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులు అమలు చేయాలని రోజు కనీస వేతనం 600 రూపాయలుగా ఇవ్వాలని పెండింగ్లో ఉన్న ప్రొఫైల్ ను చెల్లించాలని వ్యవసాయ కార్మికులను ఆదుకోవాలన్నారు. ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు కొత్త సీతారాములు , జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండివై పాషా , నగర అధ్యక్షులు నరాల నరేష్ మోహన్ నాయుడు, ఏఐటియుసి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గాదె లక్ష్మీనారాయణ తోట రామాంజనేయులు , సిఐటియు జిల్లా అధ్యక్షులు తుమ్మ విష్ణు , ఏఐకేఎస్ జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ , టి యు సి ఐ జిల్లా ఉపాధ్యక్షులు కే శ్రీనివాస్ , బికేఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎర్ర శ్రీనివాసరావు, మెరుగు సత్యనారాయణ శ్రీనివాస్, టి యు సి ఐ నగర అధ్యక్షులు ఎం లక్ష్మీనారాయణ, ఐఎన్టియుసి పట్టణ నాయకులు సంగయ్య, వేణు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## యువకులకు క్రీడా సామాగ్రి అందజేత



**కారేపల్లి కెరటం న్యూస్ ప్రతినిధి**

కారేపల్లి మండల కేంద్రంలోని భరత్ నగర్ కాలనీ పలువురు యువకులకు శనివారం బిఆర్ఎస్ జిల్లా మైనార్టీ నాయకులు షేక్ గౌసుద్దీన్ షటిల్ కిట్లు మరియు బ్యాట్లు క్రీడా సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ,శారీరక ఆరోగ్యానికి దోహదం చేస్తాయని, అందుకే గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో క్రీడా సామాగ్రిని అందజేశానన్నారు. తమపై అభిమానంతో క్రీడా సామాగ్రి అందజేసిన షేక్ గౌసుద్దీన్‌కు ఈ సందర్భంగా యువకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండి కలియుల్లా ఖాన్ చెవుల అనిల్ సద్దాం హుస్సేన్ అబ్దుల్ వహీద్ సోమందల నాగరాజు తడికమ్మల నరేష్ ఫిరోజ్ భరత్ నగర్ కాలనీ యువత పాల్గొన్నారు.

## మోడీ రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా 26న జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

- **అఖిలభారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ ఖమ్మం జిల్లా కార్యదర్శి వై ప్రకాష్**



**కారేపల్లి కెరటం న్యూస్ ప్రతినిధి**

సంయుక్త కిసాన్ మోర్చా ఎస్ కే యం రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా కారేపల్లి మండలం పేరుపెల్లి గ్రామంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమం వై ప్రకాష్ మాట్లాడుతూ బిజెపి మోడీ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మూడు రైతు వ్యతిరేక నల్ల చట్టాలను కార్మికుల నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ లక్షలాదిమంది రైతుల కార్మికులతో 13 నెలల పాటు సాగిన వీరోచిత ఢిల్లీ రైతాంగ ఉద్యమంలో 800 మంది అమరులైన ఉద్యమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఉద్యమానికి దేశ ప్రజలకు క్షమార్పణలు చెప్పి రైతులకు కార్మికులకు నష్టదాయకమైన చట్టాలను రద్దు చేస్తానని ఎం ఎస్ పి పంటల గిట్టుబాటు ధర చట్టం అమలు చేస్తానని పార్లమెంట్ సాక్షిగా లిఖితపూర్వకంగా రాసి ఇచ్చి వాటిని రద్దు చేయకుండా దేశంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి తిరిగి అట్టి చట్టాలను మరల దొడ్డి దారిన ప్రవేశపెట్టి అమలకు పూనుకున్నాడని అందులో భాగంగా ఎస్ కే యం ఆధ్వర్యంలో ఈనెల 26న ఖమ్మం కలెక్టరేట్ ముందు జరిగే నిరసన ధర్నా కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరినారు ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ మండల నాయకులు అలెం గురవయ్య, చంద్రయ్య, బైరుమల లక్ష్మయ్య వై జానకి సుగుణ కోటక్క మంగమ్మ , నాగేశ్వరరావు కోటయ్య, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ఫలించిన సిరిగుండం గ్రామస్తుల పోరాటం

- **వలస ఆదివాసి గ్రామం సిరిగుండంలో సమగ్ర కుటుంబ సర్వే జరిపిన అధికారులు**

**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం నవంబర్ 23:** దుమ్ముగూడెం మండల పరిధి నారాయణరావుపేట గ్రామపంచాయతీ పరిధిలో గల వలస ఆదివాసి గ్రామమైన సిరిగుండం గ్రామంలో ఎట్టకేలకు సర్వే అధికారులు కుటుంబ సమగ్ర సర్వే శనివారం చేపట్టారు. వలస ఆదివాసి గ్రామం సిరిగుండం ఛాయాచిత్రం ఆధారంగా తెలంగాణలో లేదని సర్వే అధికారులు కుటుంబ సమగ్ర సర్వే చేయడానికి నిరాకరించారు. దీంతో అమాయక ఆదివాసి గిరిజనులైన ఆ గ్రామస్తులు ఆందోళన చెందారు.ఎవరికి చెప్పాలో తెలియదు ఏమని చెప్పాలో తెలియని అమాయకత్వం ఈ తరుణంలోఈ విషయం తెలుసుకున్న ఆదివాసి గిరిజన సంఘం నాయకులు సరియం కోటేశ్వరరావు దుమ్ముగూడెం కెరటం ప్రతినిధిని వెంటబెట్టుకొనిఆ గ్రామాన్ని సందర్శించారు ఆ ప్రజలతో మాట్లాడి 30 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసుకుని ఆ గ్రామంలో నివసిస్తున్న ఆదివాసి ప్రజల నుండి ఆధారా లను సేకరించారు ఆధార్ కార్డులు రేషన్ కార్డులు గ్రామీణ ఉపాధి పథకం కార్డులు, అంగన్వాడి ద్వారా అందుతున్న పౌష్టికాహా రం, తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గ్రామానికి



అందుతున్న వైద్య సేవలు, తెలంగాణ అటవీ శాఖ అధికారులు ఆ గ్రామం సుమారుగా రెండు కిలోమీటర్లు దూరంలో ఏర్పాటుచేసిన తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల సరిహద్దు దిమ్మలు, కందకాలు తదితర ఆధారాలతో పాటు ఇటీవలే ఓ పోడు భూమి కేసులు ఆ గ్రామస్తులపై తెలంగాణ అటవీ శాఖ అధికా రులు నమోదు చేసిన కేసు పత్రాలు ఆక్రమణకు గురైన అటవీ భూమి తాలూకు ఛాయాచిత్ర పత్రాలు సేకరించగా సిరిగుండం గ్రామస్తుల సమగ్ర సర్వే సమస్యపై కెరటం డిజిటల్ పత్రికలు కథనం ప్రచురితమైంది. దీంతోపాటు కోటేశ్వరరావు సిరిగుండం ఆదివాసి ప్రజలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్, భద్రాచలం ఐటీడీ ఏపీవో, భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్ల%శీ% వెంకటరావులకు దరఖాస్తు చేసి ఇప్పుడు మమ్ములను కాదు పొమ్మంటే ఎక్కడికి వెళ్లలేమని సావే మాకు శరణమని అధికారుల ముందు గోడు ల్లబుచ్చుకున్నారు. మా గ్రామంలో కుటుంబ సమగ్ర సర్వే చేపట్టాలని వేడుకున్నారు. సిరిగుండం గ్రామస్తుల వద్ద గల ఆధారాల ను పరిశీలించిన అధికారులు సిరిగుండం గ్రామాన్ని కూడా సమగ్ర సర్వే జరపాలని కింది స్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో నారాయణరావుపేట గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆ గ్రామానికి వెళ్లి సిరిగుండం గ్రామాన్ని కూడా సమగ్ర సర్వే జరుగుతామని గ్రామస్తులకు తెలిపారు. దీంతో శనివారం సమగ్ర కుటుంబ సర్వే జరిపే అధికారులు ఆ గ్రామంలో సందర్శించి కుటుంబాల వివరాలు సేకరించి సర్వే జరిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆదివాసి గిరిజన సంఘం నాయకులు సరియం కోటేశ్వరరావు గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామస్తుల పోరాటం ఫలించిందని గత 30 సంవత్స రాల క్రితం నుండి సిరిగుండం గ్రామాన్ని ఏర్పాటు చేసుకున్న ఆదివాసీలను సిరిగుండం గ్రామాన్ని సర్వే చేయమని నిరాకరించడం బాధాకర విషయమని సమగ్ర ఆధారాలతో జిల్లా ఉన్నతాధికారులకు విన్నవించడంతో ఆధారాలు పరిశీలించిన అధికారులు సర్వే జరపడానికి అనుమతి తెలపడం శుభపరిణామమని జిల్లా కలెక్టర్ ఐటిడిఏపిఓ భద్రాచలం శాసనసభ్యులకు సిరిగుండం ఆదివాసి ప్రజల తరపున ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మడకం నందా, సవలం పుల్లయ్య, మడకం రమేష్, రవ్వ బీమయ్య, ఉయిక రాజు తాటి జోగయ్యలు పాల్గొన్నారు.

# కెసిఆర్ విధానాలనే అమలు చేస్తున్న రేవంత్‌రెడ్డి

- **గ్యారెంటీ లేని ఆరు గ్యారంటీలు**
- **కార్మికుల కర్షకులకు వ్యతిరేకంగా చట్టాలు తెస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వ విధానాలను తిప్పి కొట్టాలి**
- **సిపిఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్**

**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం నవంబర్ 23:** కెసిఆర్ దుర్మార్గపు పాలనకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని కెసిఆర్ విధానాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నాడని సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ ఆరోపించారు. శనివారం దుమ్ముగూడెం మండల సిపిఐ (ఎం) 9వ మహాసభ శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి కళ్యాణ మండపంలో సిపిఐ (ఎం) అగ్రనేత అమరజీవి సీతారాం ఏచూరినగర్, సవలం వీరస్వామి ప్రాంగణంలోజరిగింది. మహాసభలు ప్రారంభ సూచికంగా ముందుగా పార్టీ జెండాను సిపిఐ (ఎం) పార్టీ సీనియర్ సభ్యురాలు , దుమ్ముగూడెం మాజీ ఎంపీటీసీ మచ్చా కృష్ణకుమారి ఆవిష్కరించారు. అనంతరం అమరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ జిల్లా



కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ, కొర్స చిలకమ్మ అధ్యక్షతన మండల మహాసభ జరిగింది. కార్యదర్శి నివేదికను మండల కార్యదర్శి కారం పుల్లయ్య మహాసభలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ అమలు కాని వాగ్దానా ఓలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెపుతారని అన్నారు. కమ్యూనిస్టులు కార్మికులు, కర్షకులు, రైతు కూలీల హక్కుల కోసమే నిరంతరం పోరాటాలు నిర్వహిస్తారన్నారన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మహిళను లక్షాధికారి చేస్తామని, ప్రతి కుటుంబానికి సంవత్సరానికి 2 లక్షల 50 వేల రూపాయలు లబ్ధి చేకూరుతుందని తెలంగాణ ఆడబిడ్డలను మోసం చేసిందన్నారు. ఎటువంటి షరతులు లేకుండా మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు 2 వేల 500 రూపాయలు ఇస్తామని, చేయూత పథకం ద్వారా 4 వేల రూపాయలు అందజేస్తామని ఆనాడు కాంగ్రెస్ నాయకులు మెడలో బోర్డులు వేసుకొని తిరిగారని గుర్తు చేశారు . ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం పేరుతో డొక్కు బస్సులను డీలక్స్ బస్సులు గా మార్చి తిప్పుతున్నారని దీనివలన మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేయాలంటే అనేక ఒత్తిళ్లకు గురవుతున్నారని బస్సులు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.అసంఘటిత కార్మికుల కోసం పోరాడి తెచ్చుకున్న చట్టా నికి సైతం రేవంత్ రెడ్డి ప్రభుత్వం తూట్లు పొడిచిందన్నారు. ఫార్మాసిటీ ఏర్పాటు కోసం లగచర్ల ప్రాంతంలో పేదల భూములను గుంజుకోవడం దుర్మార్గపు చర్య అన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మికులు కర్షకుల కోసం వ్యతిరేక చట్టాలు తీసుకువస్తుందన్నారు. ఆనాడు యూపీఏ వన్ ప్రభుత్వంలో ఎంపీగా ఉన్న మీడియం బాబురావుఅటవీ హక్కుల చట్టాన్ని 2005లో తీసుకురావడం జరిగింది అన్నారు..ఈ మహాసభలో సిపిఐ (ఎం )పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు, పార్టీ సీనియర్ నాయకులు మాజీ డిసిసిబి చైర్మన్ యలమంచి రవి కుమార్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి, కొలగాని బ్రహ్మాచారి, రేపాక శ్రీనివాస్, కారం పుల్లయ్య, భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, నాయకులు మర్మం చంద్రయ్య, యలమంచి శ్రీనుబాబు, కొడాలి లోకేష్ బాబు, వాగే ఖాదర్ బాబు పాల్గొన్నారు.